ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

బుధవారం 25 డిసెంబరు 2024

హ్యాపీ క్రిస్మస్

- సన్నద్ధమైన చర్చిలు, పాస్టర్లు, సంఘాలు
- విద్యుత్ దీపాల వెలుగుల్లో చర్చిలు
- శోభాయమానంగా అలంకరణ

క్రిస్మస్ పండుగకు మహానగరం సిద్ధమైంది. క్రైస్తవులకు అతి పెద్ద పండుగ క్రిస్మస్ నిర్వహణకు చర్చిలు, పాస్టర్లు, చర్చిల సంఘాలు సన్నద్ధమయ్యాయి. హ్యాపీ క్రిస్మస్.. అంటూ శుభాకాంక్షల వెల్లడితోపాటు సంబురాలు మిన్నంటుతున్నాయి. యేసుక్రీస్తు జననాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ నిర్వహణకు క్రైస్తవ సంఘాలతో పాటు క్రైస్తవేతరలు కూడా సిద్ధమయ్యారు.

- హనుమకొండ సిటీ

6



విద్యుత్ వెలుగుల్లో హనుమకొండలోని సెంటినరీ బాపిస్టు చర్చి



లోక రక్షణకే క్రీస్తు జననం

ఫాతిమా కేథడ్రల్ చర్చిలో బాలయేసు వద్ద పూజలు చేస్తున్న వరంగల్ బిషప్ ఉడుముల బాల

- వరంగల్ బిషప్ ఉడుముల బాల
- ఫాతిమా కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు
- బాలయేసు వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): లోక రక్షణ కోసమే ఏసు క్రీస్తు జన్మించాడని, క్రిస్మస్ పండుగ చారిత్రాత్మకమైందని వరంగల్ బిషప్ ఉడుముల బాల ఉద్బోధించారు. క్రిస్మస్ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం అర్ధరాత్రి క్రిస్మస్ జాగరణ దివ్యబలి పూజ జరిగింది. చర్చి ఫాదర్ కాసు మర్రెడ్డి అధ్యక్షతన

మిగతా 6వ పేజీలో...



అంబేద్కర్ సెంటర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- కేంద్ర మంత్రితో ప్రధాని బహిరంగ క్షమాపణ చెప్పించాలి
- రాజ్యాంగంపై గౌరవం లేని కేంద్రం.. రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర
- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

7



కొత్తకొండలో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

కొత్తకొండ జాతరను విజయవంతం చేద్దాం..

- జనవరి 10 నుంచి 18 వరకు ఉత్సవాలు
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

7

సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండండి

బల్దియా అధికారులతో మేయర్ సుధారాణి



అధికారులతో మాట్లాడుతున్న గుండు సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులు సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఈ నెల 30న బల్దియా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళవారం మేయర్ చాంబర్‌లో వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరంలో మంచి నీటి సరఫరా, లీకేజీలు అరికట్టుట, పారిశుధ్య నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్‌వో శంకర్‌లింగం, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, ఈఈలు మహేందర్, శ్రీనివాస్, సంతోష్‌లు పాల్గొన్నారు.

బాక్స్‌డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

గ్రేటర్ వరంగల్ పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో బాక్స్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. మంగళవారం భద్రకాళి బండ్, జంతు ప్రదర్శనశాల ప్రాంతాల్లో కుడా, బల్దియా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. జూపార్క్, అడ్వకేట్స్ కాలనీ నుంచి వచ్చే వరద నీరు సాఫీగా వెళ్లేందుకు బాక్స్ డ్రైన్‌ల ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. భద్రకాళి చెరువు నుంచి నీటి తీసిన తర్వాత అందులో వెలువడిన గుర్రపు డెక్క అవశేషాలను సేకరించేందుకు ఎస్‌హెచ్‌జీ మహిళలను ఎంపిక చేసిన వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీవో అజీత్‌రెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, కుడా, బల్దియా ఈఈలు భీంరావు, సంతోష్, ఏసీపీలు రజిత, ఇర్షాద్, ఏఈ మేనక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్, స్మార్ట్‌సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్ ట్రోఫీ ఈ నెల 27వ తేదీ నుంచి జనవరి 2 వరకు హనుమకొండలోని జేఎన్‌ఎస్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో క్రీడల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో మంగళవారం క్రీడల నిర్వహణపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి, భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. క్రీడలు జరిగే ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్, రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసుశాఖను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అశోక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగేంద్రుడుడికి ధనుర్మాస పూజలు

గీసుగొండ, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా ఊకల్ నాగేంద్రుడిని కోటి జాజి పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి చతుర్వేద పారాయణం సమర్పించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్షాచార్యులు, ఆలయ చైర్మన్ మాచినపల్లి బాబురావు, కొత్తగట్టు రాజేందర్, భక్తులు పాల్గొన్నారు.



ధనుర్మాస సేవలో అర్చకుడు సుదర్శనాచార్యులు

ఇండియన్ ఎకానమీ సదస్సుకి ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు

వరంగల్ ఎడ్యుకేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): హరియానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 107వ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ పాల్గొననున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి వెల్లడించారు. ఈ నెల 27 నుంచి 29 వరకు జరుగనున్న సదస్సులో డాక్టర్ శ్రీధర్‌కుమార్ సోషియో అండ్ డెమోగ్రాఫిక్ ఫీచర్స్ ఆఫ్ ద పాపులేషన్ - ఏ స్టడీ ఇన్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు.



శ్రీధర్‌కుమార్ లోథ్

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

వరంగల్ ఎడ్యుకేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సార్వత్రి విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అనగోని సదానందం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాలతో మధ్యలోనే చదువు మానేసిన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9346020003/9396337572ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేస్తాం..

సీసీఐ వరంగల్ బ్రాంచ్ జనరల్ మేనేజర్ అర్జున్ దవే

వరంగల్ వ్యవసాయం, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేస్తామని సీసీఐ వరంగల్ బ్రాంచ్ జనరల్ మేనేజర్ అర్జున్ దవే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ రీజియన్ పరిధిలోని 16 జిల్లాల్లో 54 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వివరాల కోసం కాట్-అలై మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పత్తి రైతుల నమోదు ప్రక్రియ ఆధార్ నంబర్ ఆధారంగా జరుగుతుందని, పత్తిలో తేమ 8శాతం మించకపోతే మద్దతు ధర లభిస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు ఒక శాతం తగ్గుతుందని పేర్కొన్నారు. ఇతర సమస్యలు ఉంటే వరంగల్ బ్రాంచ్ కార్యాలయం ఫోన్ నంబర్ 0870-2565077ను సంప్రదించాలని అర్జున్ దవే ఆ ప్రకటనలో కోరారు.

వేసవిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఏర్పాట్లు చేశాం..

హనుమకొండ ఎస్ఈ వెంకటరమణ

రాంనగర్, డిసెంబర్ 24 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికబద్ధంగా అన్నీ ఏర్పాట్లు చేసుకున్నామని హనుమకొండ ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. కొత్తగా 4 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు 33 బై 11 కేవీ సబ్‌స్టేషన్‌లోని 4 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. లోడ్ భారంపై టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకొని అందుకు అనుగుణంగా కొత్తగా 109 ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చడంతోపాటు 127 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా విద్యుత్‌ను అందించడానికి ఇంటర్‌లింకింగ్ వ్యవస్థను పటిష్టపరిచామన్నారు.

విద్య, పరిపాలన పదవుల్లో బీసీ వర్గాలకు మొండిచెయ్యి

- జేఎన్‌టీయూ వీసీ పోస్టు బీసీలకు ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

కేయూ క్యాంపస్ డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉన్నత విద్యామండలితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్సిటీల్లో బీసీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మొండిచెయ్యి చూపుతోందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ధ్వజమెత్తారు. మంగళవారం కేయూ అతిథి గృహంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. వర్సిటీల్లో వీసీలతోపాటు బీసీలకు ముగ్గురికే అవకాశం కల్పించారని చెప్పా రు. రాష్ట్ర ఉన్నతవిద్య మండలిలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. ఓయూ, కేయూ లాంటి పెద్ద వర్సిటీల వీసీ పోస్టులను బీసీలకు ఇవ్వలేదన్నారు. హైదరాబాద్ జేఎన్‌టీయూ వీసీ పోస్టులను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యాశాఖ పదవుల్లో బీసీలకు సామాజిక న్యాయం మేరకు పదవుల కేటాయింపులు లేవన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు చెందిన ప్రైవేట్ వర్సిటీలను లబ్ధిచేకూర్చేందుకు ప్రభుత్వ వర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ కూడా బీసీలకు వీసీ, ఉన్నత విద్యామండలి చైర్మన్, వైస్ చైర్మన్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేయలేదని, అదే బాటలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని శ్రీనివాస్‌గౌడ్ ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వంలో బీసీలకు మొండి చెయ్యి చూపడం మంచిది కాదన్నారు. ఓసీ, ఇతర వర్గాలు వీసీలుగా ఉన్న వర్సిటీల్లో రెక్టార్, ఓఎస్‌డీ, రిజిస్ట్రార్‌తో పాటు ఇతర ప్రధాన పరిపాలన పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత ప్రాణత్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అదే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించడం లేదన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు 40శాతం మెస్ చార్జీలు పెంచిన ప్రభుత్వం వర్సిటీ విద్యార్థులకు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. వర్సిటీల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ బిల్లులన్నీ ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. జైలు ఖైదీలకిచ్చే మెస్ చార్జీలు వర్సిటీ విద్యార్థులకు ఇవ్వడం లేదన్నారు. నాణ్యమైన భోజనాన్ని వర్సిటీల్లో అందించాలని అన్నారు. ఓయూ, కేయూ వర్సిటీల భూములన్నీ అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని కాపాడాలని అన్నారు. హైడ్రాతో వర్సిటీల భూములను కాపాడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఫెలోషిప్‌లకు నెట్ అర్హత విధింపు సరికాదన్నారు. ప్రాంతీయ భాషల విద్యార్థులకు జాతీయస్థాయిలోని నెట్ పరీక్ష ఉత్తీర్ణత తప్పనిసరి చేయడంవల్ల అనేక మంది విద్యార్థులు క్వాలిఫైడ్ కాలేకపోతున్నారని చెప్పారు. రూ.10వేల ఫెలోషిప్‌ను ప్రతీ నెల పరిశోధకులకు ప్రభుత్వ హామీ మేరకు చెల్లించాలని అన్నారు. ఫూలే దంపతుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని అన్నారు. బీసీ జనాభా లెక్కల ప్రకారం తమకు పదవుల కేటాయింపులు జరుగాలని డిమాండ్ చేశారు. వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, పార్టుటైమ్, గెస్ట్‌అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీవర్గాలకు జరుగుతున్న వివక్షపై త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, దాడి మల్లయ్య యాదవ్, అశోక్‌గౌడ్, బోనగాని యాదగిరిగౌడ్, తీగల ప్రదీప్‌గౌడ్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, బీసీ విద్యార్థి సంఘం ఇన్‌చార్జి అరెగంటి నాగరాజుగౌడ్, రీసెర్చ్ స్కాలర్లు మహబూబ్ పాషా, అభిరామ్, బస్కే నాగరాజు, పృథ్వీ వేణు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

'పొలిటికల్ రౌడీ'లపై పోలీస్‌బాస్ ఆరా

- కమిషనరేట్‌లో చర్చనీయాంశమైన ఆంధ్రజ్యోతి కథనం
- నిఘా వర్గాల ద్వారా సమాచార సేకరణ
- పలువురిపై చర్యలకు రంగం సిద్ధం



మిల్స్‌కాలనీ పీఎస్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, డిసెంబర్ 24 (ఆంధ్రజ్యోతి) : రాజకీయం ముసుగులో రౌడీయిజానికి పాల్పడుతున్నారంటూ మంగళవారం ఆంధ్రజ్యోతిలో ‹పేట్రేగిపోతున్న పొలిటికల్ రౌడీలు› పేరిట ప్రచురించిన కథనంపై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆరా తీసినట్లుగా సమాచారం. ప్రజాప్రతినిధులకు ప్రధాన అనచరులుగా ఉన్న కొంతమంది పొలిటికల్ రౌడీలు పోలీస్‌శాఖ నిర్వహించే కౌన్సెలింగ్ గైర్హాజరవుతున్నారని, పోలీసులను తమ చెప్పుచేతుల్లో పెట్టుకొని సెటిల్‌మెంట్‌లకు పాల్పడుతున్నారని ప్రచురించిన ఆంధ్రజ్యోతి కథనం కమిషనరేట్ పరిధిలో చర్చనీయాంశమైంది. పొలిటికల్ రౌడీల ఆగడాలను సీరియస్‌గా తీసుకున్న సీపీ.. నిఘా వర్గాల ద్వారా రౌడీషీట్ నమోదై ప్రజాప్రతినిధులుగా పనిచేస్తున్న వారి కదలికల గురించి అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. వారికి సహకరిస్తున్న పోలీసు అధికారులపై నివేదిక ఇవ్వాలని నిఘా వర్గాలను ఆదేశించినట్లు తెలుస్తోంది. మంగళవారం వరంగల్ పోలీస్ డివిజన్‌లో అత్యధికంగా రౌడీషీటర్లు ఉండే మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ అంబర్ కిషోర్ ఝా.. పీఎస్ పరిధిలో ఎంతమంది రౌడీషీటర్లు ఉన్నారు..? అందులో ఎవరెవరు ఉన్నారు..? అనే దానిపై ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నంను అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని సీఐతో పాటు ఏసీపీని ఆదేశించినట్లుగా సమాచారం.

రౌడీషీటర్ల పట్ల ఉదాసీనతగా వ్యవహరించే అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించినట్లుగా తెలిసింది. పెట్రోలింగ్‌ను పెంచి ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సూచించారు. రాణా సందర్శనలో భాగంగా స్టేషన్ పరిసరాలతో పాటు రికార్డులను పరిశీలించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సాయికుమార్ తదితరులు

ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేసే వరకు పోరాటం

స్వేరోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్

28న కేయూలో ఓబీసీ రిజర్వేషన్లపై సదస్సు

కేయూ క్యాంపస్ డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఓబీసీ రిజర్వేషన్లను రద్దుచేసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ స్పష్టం చేశారు. మంగళవారం స్వేరోస్ నేతృత్వంలో 28న కేయూలో జరిగే ఓబీసీ రిజర్వేషన్ల రౌండ్ టేబుల్ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వేరోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్‌లు మాట్లాడుతూ.. 28న కేయూ దూరవిద్యకేంద్రంలోని ప్రొఫెసర్ జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో సదస్సు నిర్వహిస్తామన్నారు. ఓబీసీ 10 శాతం రిజర్వేషన్లతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. అగ్రవర్ణాలున్నది కేవలం రెండు శాతమేనని అన్నారు.

ఎక్కువ జనాభా కల్గిన ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినప్పటికీ ఉద్యోగాలు, సీట్లు పొందలేకపోతున్నారని ధ్వజమెత్తారు.28న జరిగే సదస్సుకు మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులతో పాటు ప్రజా సంఘాల నేతలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్, ఏబీఎస్‌ఎఫ్, బీఎస్‌ఎఫ్, స్వేరోస్ నేతలు శివ, చరణ్, సురేష్, మహేశ్, కృష్ణ, వంశీ, బాలకృష్ణ, నరేశ్, సుకేశ్, సంధ్య, స్పందన, రాకేశ్, హర్షవర్ధన్, రాజు, మల్లేశ్ పాల్గొన్నారు.

హ్యాపీ క్రిస్మస్..

నేడే క్రిస్మస్ పర్వదినం

సన్నద్ధమైన చర్చిలు, పాస్టర్లు, సంఘాలు

హనుమకొండ సిటీ, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పండుగకు మహానగరం సిద్ధమైంది. మంగళవారం రాత్రి నుంచి క్రిస్మస్ పర్వదిన వేడుకలు అరంభమయ్యాయి. బుధవారం ఉదయం 9:30 గంటలకు చర్చిలలో క్రిస్మస్ ఆరాధనల్లో క్రైస్తవులు పాల్గొంటారు. మహానగరంలోని చర్చిలను ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేస్తారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తారు.

ఆరంభమైన వేడుకలు

క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి నుంచే ఆరంభమయ్యాయి. కొన్ని చర్చిలలో రాత్రి 12 గంటల వరకు క్రిస్మస్ ఆరాధనలు జరిగాయి. పశువుల పాకలో క్రీస్తు జనన దృశ్యాలు, నక్షత్ర ప్రదర్శనలతో ప్రార్థనలు నిర్వహించారు. మహా నగరంలోని హోటళ్లు, బేకరీలు, వ్యాపార సంస్థల్లాలో కూడా సంబురాలు నిర్వహిస్తున్నారు. క్రిస్మస్ ట్రీ, స్టార్‌లు, సాంటాక్లాజ్‌ల ప్రదర్శన, ప్రత్యేక అలంకరణల నడుమ క్రిస్మస్ వేడుకలు నిర్వాహించారు. హ్యాపీ క్రిస్మస్.. మేరి క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలియ చేసుకుంటున్నారు.

శోభాయమనంగా అలంకరణలు

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నగరంలో ప్రత్యేక అలంకరణలు చోటు చేసుకున్నాయి. కూడళ్లలో విద్యుత్ అలంకరణలు, స్టార్‌లను ఏర్పాటు చేశారు. పలు చోట్ల సాంటాక్లాజ్‌ల బొమ్మలను ప్రదర్శించారు. నగర కూడళ్లలో స్టార్లు ఏర్పాటయ్యాయి.

ముస్తాబైన చర్చిలు

మహానగరంలోని చర్చలను ప్రత్యేకంగా అలం కరించారు. పదిహేను రోజుల ముందు నుంచే చర్చిల అలంకరణలను చేపట్టారు. చర్చిలు విద్యు త్ కాంతులతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. చర్చిలలో భారీ స్టార్‌లు, ట్రీలను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగే క్రిస్మస్ ఆరాధనల కోసం సకల ఏర్పాట్లు చేశారు. క్రిస్మస్ పండుగ రోజున జరిగే ఆరాధనలకు క్రైస్తవులే కాక క్రైస్తవేతరులు కూడా భారీ సంఖ్యలో వస్తారు. ఈ మేరకు సంఘాలు ప్రత్యేక ఏర్పాట్లను చేశాయి. సంఘ కాపరులు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యత, క్రీస్తు జననాన్ని తెలియచేస్తూ వ్యాఖ్యోపదేశం చేస్తారు.

సర్వశిక్ష కాంట్రాక్ట్ ఉగ్యోగులను రెగ్యులైజ్ చేయాలి

హనుమకొండ టౌన్, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): అన్ని రకాలుగా అర్హతలు ఉన్న సర్వశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేసి విద్యాశాఖలో విలీనం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా ఏకశిలాపార్కు వద్ద ఎస్ఎస్ ఉద్యోగులు చేస్తున్న దీక్షలను ఆయన మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంను, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ను కలిసి సర్వశిక్ష ఉద్యోగుల సమస్యల గురించి వివరిస్తానని చెప్పారు. సమస్యల పరిష్కారం అయ్యే వరకు ఎస్ఎస్ ఉద్యోగులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఉన్నత విద్యను అభ్యసించి చాలీచాలనీ వేతనాలతో విద్యావ్యవస్థ పటిష్టత కోసం సమగ్రశిక్షలోని 9 విభాగాలలో పనిచేస్తున్న వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి వీడాలన్నారు. సర్వశిక్షలో దళితులు, బీసీలే ఎక్కువగా ఉన్నారన్నారు. ప్రభుత్వానికి ఎక్కడ వాత పెట్టి ఎలా పనిచేయించాలో బీసీ సంక్షేమ సంఘ నాయకుడిగా తనకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, సర్వశిక్షలో పనిచేస్తున్న పలు విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

లోక రక్షణకే క్రీస్తు జననం

5వ పేజీ తరువాయి

క్రిస్మస్ వేడుకలు, ప్రత్యే పూజలు జరిగాయి. ఈ పూజలకు వరంగల్ బిషప్ హాజరై క్రీస్తు సందేశాన్ని అందించారు. క్రీస్తు జయంతి ఎంతో గొప్పగా జరుపుకోవడమే కాకుండా దాని ప్రసిద్ధిని ప్రతీ ఒక్కరు గ్రహించాలన్నారు. క్రిస్మస్ అనేది ప్రపంచంలో మెదటగా దేవుడి మదిలిలో మెదిలిందన్నారు. పాపులను రక్షించడానికే, వారిని కాపాడటానికే భూమి మీద పశువుల పాకలో క్రీస్తు జన్మించారన్నారు. పశువులపాకలో పుట్టడం అంటే.. అందరికీ అందుబాటులో వుండటానికే అని చెప్పారు. అనంతరం ఏసుక్రీస్తు పుట్టుక గురించి సందేశం అందించారు. క్రీస్తు పుట్టుక అంతరార్థం తెలుసుకోవాలన్నారు.

అ తర్వాత హోలీ స్పిరిట్ క్రైస్తవులపై చల్లి దివ్యస్య ప్రసాదం అందించారు. ఆ తర్వాత బిషప్‌తోపాటు ఫాదర్‌లు చర్చి ఆవరణలో వున్న పశువుల పాక వద్దకు వెళ్లి బాలయేసు వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. భక్తులకు ఆశీర్వదించి, ప్రార్థనలు చేశారు. అనంతరం ఈ వేడుకలు హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బిషప్ ఉడుమల బాల, చర్చి ఫాదర్ కాసు మర్రెడ్డిలు కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు క్రైస్తవులు వేలాదిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ఫాతిమా కేథడ్రల్ చర్చిలో వేడుకలకు హాజరైన జనం



సందేశం వినిపిస్తున్న బిషప్ ఉడుముల బాల



ఫాతిమా కేథడ్రల్ చర్చిలో అర్ధరాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరైన క్రైస్తవులు



ఫాతిమా కేథడ్రల్ చర్చిలో బిషప్ ఉడుముల బాల

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం



వరంగల్ క్రైం, డిసెంబర్ 24 (ఆంధ్రజ్యోతి): రంగంపేటకు చెందిన మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైనట్లు హనుమకొండ ఎస్సై కిషోర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రంగంపేటకు చెందిన చెరుకుపల్లి శోభన(35) ఈ నెల 22న బయటి వంటల కోసం కుటుంబసభ్యులతో పద్మాక్షీ గుండం దగ్గరికి వచ్చి తప్పిపోయిందన్నారు. శోభన తమ్ముడు పృథ్వీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీ రకం)	-	-
పల్లికాయ (సూక)	6910	3000
పల్లికాయ (పచ్చిది)	5550	4500
కందులు	-	-
పెసళ్లు	7500	4000
పత్తి	7070	5800
పసుపు (కాడి)	11102	10235
పసుపు (గోల)	10050	9565
తేజ మిర్చి	12000	9000
తేజ మిర్చి (కొత్తది)	16010	12000
తేజ ఏసీ	15400	14000
వండర్‌హాట్ ఏసీ	14500	13000
యూఎస్341ఏసీ	13400	11000
దేశీ ఏసీ	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6500	3000

- వరంగల్ వ్యవసాయం

సీబీసీ.. వేడుకలకు ముస్తాబు..



క్రిస్మస్ వేడుకల కోసం విద్యుత్‌దీపాలతో ముస్తాబైన సీబీసీ చర్చి

రాష్ట్రంలో రెండో అతిపెద్ద చర్చిగా గుర్తింపు

విశాలమైన ప్రార్థనామందిరం ఇక్కడి ప్రత్యేకత

ఖిలావరంగల్, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): వరంగల్ క్రిస్టియన్‌కాలనీలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైంది. సెంటినరీ బాప్టిస్టు చర్చిల్లో రాష్ట్రంలోని రెండో అతిపెద్ద చర్చిగా గుర్తింపు ఉంది. ఇటీవలే దీన్ని ప్రభుత్వ నిధులతో పాటు, దాతల సహకారంతో సుమారు రూ.60కోట్లు ఖర్చుపెట్టి ఆధునికీకరించారు. ఇందులో విశాలమైన డూప్లెక్స్ (రెండు అంతస్థుల) భవనంతో పాటు, విశాలమైన ప్రార్థనామందిరం నిర్మించారు. సౌండ్ ప్రూఫ్ సిస్టంతో పాటు ఒకేసారి 10వేల మంది ప్రార్థన చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ క్రిస్మస్ వేడుకులకు దేశవిదేశాలకు చెందిన క్రిస్టియన్లు వస్తుంటారు.

1893లో నిర్మాణం..

వరంగల్ క్రిస్టియన్‌కాలనీలో 1893 సంవత్సరం, అక్టోబరు 1న, 20 మంది సంఘపెద్దలు కలిసి తొమ్మిదెకరాల స్థలంలో సీబీసీని నిర్మించారు. 1956లో సెంటినరీ బిల్డింగ్, పాస్టర్, పార్సనెర్ల కోసం నివాసాలను ఏర్పాటు చేశారు. నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వంతో పాటు, సంఘం సభ్యులు 5వేల మంది దాతల సహాయంతో సుమారు రూ.10 కోట్లు ఖర్చుపెట్టి పునఃనిర్మించా రు. ఇందులో ప్రతీ ఆదివారం ప్రార్థనలు, మంగళవారం స్త్రీలఆరాధన, బుధవారం సంఘం ఆరాధన, గురువారం కుటీరప్రార్థన, శుక్రవారం ఉపవాస ప్రార్థన, శనివారం యూత్ ఫెలోషిప్‌తో పాటు యేటా డిసెంబరు రెండో వారం స్త్రీల క్రిస్మస్‌ను జరుపుకుంటారు. ఈ నెల 22న, చిల్డ్రన్ ఫెస్టివల్, 23న యూత్ ఫెస్టివల్, 24న, వాచ్‌నైట్ సర్వీస్, 25న క్రిస్మస్, జనవరి 1న నూతనసంవత్సర వేడుకలు ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. సీబీసీ ఆధ్వర్యంలో బెతెస్థా బాప్టిస్టు చర్చి-లక్ష్మీపురం, బరకా బాప్టిస్టు చర్చి, గోవిందాపురం, కొండాపురం, మూడుచెక్కల పల్లి, నల్లబెల్లి, ఓటాయి, ఎల్లాయిగూడెం, బెత్లెహం బాప్టిస్టు చర్చిలున్నాయి. సీబీసీ సీనియర్ పాస్టర్‌గా జగ్జీవన్‌బాబ్జి, అధ్యక్షుడిగా పీఆర్ సాల్మన్, ప్రధానకార్యదర్శిగా కొల్లూరి రాజ్‌కుమార్, కోశాధికారిగా కొల్లూరి కవిరాజ్(టోని), ఉపాధ్యక్షుడిగా మేకల భరత్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా పొలెపాక శ్రీకర్, సంయుక్త కోశాధి కారిగా కొల్లూరి విశాల్, కార్యవర్గ సభ్యులుగా బసికే నవీన్‌సన్, మేకల ప్రభాకర్, గుండేటి శ్యామ్‌కుమార్,పల్లె ఉదయ్, పిలెపాక ఉదయ్ కుమార్, వస్కుల యోహాన్ కొనసాగుతున్నారు.



పర్యాటక ప్రాంతంగా..

క్రిస్మస్ వేడుకల కోసం చర్చిని సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశాం. 131 సంవత్సరాల చరిత్ర కలిగిన సెంటినరీ బాప్టిస్టు చర్చి(సీబీసీ) నూతన భవనం రాష్ట్రంలోనే అతిపెద్ద చర్చిల్లో రెండో స్థానంలో ఉంది. ఇందులో ఒకేసారి 10వేల మంది ప్రార్థన చేయవచ్చు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవిదేశాలనుంచి ఇక్కడికి క్రిస్టియన్లు వస్తుంటారు.

- పుల్లా జగ్జీవన్ బాబ్జీ, పాస్టర్



క్రిస్టియన్‌కాలనీలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లోని సీఎస్ఐ చర్చి

మత సామరస్యానికి ప్రతీక సీఎస్ఐ చర్చి

- సర్వ మతాల నిర్మాణశైలి ఇక్కడి ప్రత్యేకత
- నాడు బ్రిటీష్ పాలకుల సహాయాన్ని తిరస్కరించిన అజరయ్య

డోర్నకల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మతాలైన హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల ప్రార్థన మందిరాల నిర్మాణ శైలితో పాటు ఆయా మతాల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని నిర్మించిన డోర్నకల్‌లోని చరిత్రాత్మక సీఎస్ఐ చర్చి మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. 1915 సంవత్సరంలో జనవరి 14న అప్పటి మద్రాసు బిషప్ హెన్రీ వైట్ హెడ్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగ్గా.. సుమారు 24 ఏళ్ల పాటు పనులు కొనసాగాయి. 1939 జనవరి 6వ తేదీ ఎపిఫనీ దినోత్సవం రోజున అప్పటి భారత క్రైస్తవ సభ అధ్యక్షుడు బిషప్ ఫాస్ వెస్ట్‌కాట్ ఈ చర్చిని ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ చర్చిని ఎపిఫనీ కెథిడ్రల్ చర్చి అంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మిళితం చేస్తూ.. ప్రధాన మతాల మనోభావాలకు అనుగుణంగా తమిళనాడుకు చెందిన బిషప్ అజరయ్య ఈ చర్చిని నిర్మించారు. ముఖ్యంగా ద్రావిడ (దక్షిణ) భారతదేశ ప్రార్థన మందిర నిర్మాణాలను పోలి ఉండేలా ఆకృతులను రూపొందించారు. చర్చి నిర్మాణం కోసం ఆస్ట్రేలియా, బర్మ (ప్రస్తుత మయన్మార్) సిలోన్ (శ్రీలంక), అమెరికా దేశాలకు చెందిన అజరయ్య మిత్రులు, దేశంలోని క్రైస్తవ విశ్వాసులు చర్చి నిర్మాణం కోసం ఆర్థికసాయం అందించారు.



విద్యుద్దీపాల వెలుగుల్లో డోర్నకల్ సీఎస్ఐ చర్చి

స్వాతంత్ర్య కాంక్షకు అనుగుణంగా..

నాడు ప్రజల్లో బలంగా నాటుకుపోయి ఉన్న స్వాతంత్ర్య కాంక్షను నిర్దాక్షిణంగా అణిచివేత సాగిస్తున్న బ్రిటన్ ప్రభుత్వం, దేశస్తులు చర్చి నిర్మాణం కోసం ఇస్తామన్న నిధులను.. అజరయ్య సున్నితంగా తిరస్కరించారు. చర్చి నిర్మాణానికి నిధుల కంటే స్వాతంత్ర్యం ఇవ్వాలంటూ వారి ముందే కుండబద్ధలు కొట్టినట్టుగా చెప్పారు. చర్చి నిర్మాణంలో భాగంగా ప్రధాన ప్రార్థన మందిరాన్ని ఏసుక్రీస్తు ప్రియశిశ్యులైన 12 మంది విశ్వాసులను స్పురించే విధంగా 12 పిల్లర్లతో చర్చిని నిర్మించారు. పిల్లర్ల నిర్మాణ ఆకృతి.. మధురైలోని మీనాక్షి దేవాలయ పిల్లర్ల నమూనాలో ఉంటాయి. అలాగే చర్చిపై ఉన్న రెండు ప్రధాన గోపురాలు హిందూ ముస్లిం ప్రార్థనమందిరాల నిర్మాణశైలీలో మిళితమై ఉంటాయి. చర్చి ప్రధాన ద్వారం హిందూ దేవాలయాల సింహద్వారాన్ని కలిగి ఉంటుంది. చర్చి రక్షణ కొరకు చివరన సూదుల్లా మొనదేలి ఉన్న ఇత్తడి లోహంతో తయారు చేసిన గోళాకారం ఆకృతులను ప్రధాన ద్వారానికి బిగించారు. చర్చి సర్వమతాల సమ్మేళనంగా ఉండాలని భావించిన అజరయ్య ఆ విధంగానే చర్చిని నిర్మించారు. కాగా, బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. తెల్లవారుజామున చర్చిలో డోర్నకల్ సీఎస్ఐ బిషప్ రైట్.రెవ. కోడిరెక్క పద్మారావు దైవసందేశం అందిస్తారు.

గురుకుల ఉపాధ్యాయుడి సృజనాత్మకత



చాక్‌పీస్‌లపై శాంతాక్లాజ్, నక్షత్రాల బొమ్మలు

నిత్యం పాఠాలు బోధిస్తూ బిజీగా ఉండే ఓ ఉపాధ్యాయుడు తనలోని సృజనాత్మతకు పదును పెడుతున్నారు. చాక్‌పీస్‌లతో బొమ్మలను చెక్కి ఔరా అనిపిస్తున్నారు.. భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకులానికి చెందిన ఆర్ట్ టీచర్ రజనీకాంత్. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయన చాక్‌పీస్‌లతో శిలువపై ఏసుక్రీస్తు, శాంతాక్లాజ్, స్టార్ బొమ్మలతో పాటు హ్యాపీ క్రిస్మస్ అనే అక్షరాలను చెక్కి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఆయన్ను తోటి ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

- కాటారం, ఆంధ్రజ్యోతి

క్రిస్మస్ కాంతులు

విద్యుత్ కాంతులతో వెలిగిన చర్చీలు



పశువుల పాకలో బాల యేసు

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చీలను అందంగా ముస్తాబుచేశారు. విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. రంగురంగుల కాంతులతో ప్రార్థనాలయాలు దేదీప్యమానంగా వెలిగిపోయాయి. అర్ధరాత్రి నుంచే ప్రారంభమైన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు చేశారు. కేకులు కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



కాజీపేట ఫాతిమా చర్చి



విద్యుత్ వెలుగులతో వరంగల్ లేబర్‌కాలనీలోని సీబీసీ చర్చి



హనుమకొండలోని సీబీసీ చర్చి



మేడారం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

మేడారంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- రహదారుల నిర్మాణం, అంతర్గత గుడుల పునరుద్ధరణకు శ్రీకారం
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- రూ. 22.75 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మేడారం, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మేడారం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రూ. 22.75 కోట్లతో మేడారంలో చేపట్టనున్న శాశ్వత పనులకు మంత్రి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. రూ.2.75 కోట్లతో వీఐపీ పార్కింగ్ రోడ్డు, రూ.2 కోట్లతో ఊరట్టం, రూ.2 కోట్లతో సారలమ్మ స్వాగత తోరణం నుంచి కన్నెపల్లి సారలమ్మ గుడి వరకు, రూ. 2.50కోట్లతో కాల్వపల్లి క్రాస్ నుంచి గ్రామం వరకు, రూ.1.30కోట్లతో మ్యూజియం నుంచి నారింజ బందం వరకు రోడ్డు, రూ.1.92కోట్లతో అంతర్గత గుడుల పునరుద్ధరణ, రూ.3.08 కోట్లతో క్యూలైన్లపై షెడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గద్దెల ప్రాంగణంలో కార్య నిర్వాహణ అధికారి రాజేంద్రం అధ్యక్షతన పూజారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తల్లులను దర్శించుకునేందుకు మేడారం వచ్చే భక్తులకు రహదారుల నిర్మాణం, ఇతర మౌలిక సౌకర్యాల కోసం అభివృద్ధి పనరులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందుకు ప్రభుత్వం రూ. 22.75కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్ల మరమ్మతులు, అంతర్గత గుడుల పునరుద్ధరణ, క్యూలైన్లపై షెడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

వీటిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తేడాలు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. జంపన్నవాగు పరిసర ప్రాంతాల్లో డ్రెయినేజీ, సెంట్రల్ లైటింగ్, ఫుట్‌పాత్ నిర్మాణానికి గ్రామస్థులు సహకరించాలని కోరారు. అటవీ శాఖ అభ్యంతరాలతో కొండాయి - మేడారం రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందని, సంబంధిత శాఖ మంత్రి కొండా సురేఖతో మాట్లాడి అనుమతులు తెప్పించి పూర్తి చేయిస్తానని తెలిపారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- కేంద్ర మంత్రితో ప్రధాని బహిరంగ క్షమాపణ చెప్పించాలి
- రాజ్యాంగంపై గౌరవం లేని కేంద్రం.. రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర
- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్‌షాను తొలగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలను కలెక్టర్ ప్రావీణ్యకు అందజేస్తున్న ఎమ్మెల్యేలు కడియం, నాగరాజు, నాయిని

వడ్డెపల్లి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమాన పరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. అజీజ్‌ఖాన్‌లతో కలిసి కాంగ్రెస్ శ్రేణుల పెద్దఎత్తున మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి అమిత్‌షాతో ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ క్షమాపణ చెప్పించాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. భారత రాజ్యాంగంపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం లేదని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ లెజెండ్ అని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకపోతే ఈ దేశంలోని అట్టడుగు వర్గాల పరిస్థితి ఏ విధంగా ఉండేదోనని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్‌ను అవమానించడమంటే భారత జాతిని అవమానించడమేనని, అన్ని మతాలను కించపర్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. అంబేద్కర్ దైవంతో సమానమని, తమ దేవుడిని కించపరిస్తే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. అధికార మదంతో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి మతతత్వాన్ని ప్రేరేపిస్తూ కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్ముతోందని అన్నారు. అంబేద్కర్‌ను అవమానపర్చిన అమిత్‌షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. జై భీమ్ అంటే బీజేపీ నేతలకు గుండెదడ వస్తోందని, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మతతత్వ భావజాలాన్ని మార్చుకోవాలని అన్నారు. అమిత్‌షాపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, లేదంటే బీజేపీ నేతలను గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. రాముడు మాకూ దేవుడేనని నాగరాజు స్పష్టం చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, ఈవీ శ్రీని వాసరావు, రాష్ట్ర , జిల్లా నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కూచన రవళి, బంక సరళ సంపత్ యాదవ్, పెరుమాండ్ల రామకృష్ణ, మీర్జా అజీజ్ ఉల్లా బేగ్, ఎనుకొంటి నాగరాజు, మండల సమ్మయ్య, బిన్ని లక్ష్మణ్, మహ్మద్ అంకూస్, నాయిని లక్ష్మారెడ్డి, పింగిళి వెంకటనర్సింహారెడ్డి, ఎంపీ ఆనంద్, పులి అనిల్‌కుమార్, కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్‌షాను తొలగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు అందించారు.

కొత్తకొండ జాతరను విజయవంతం చేద్దాం..

- జనవరి 10 నుంచి 18 వరకు జాతర
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



కొత్తకొండ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

భీమదేవరపల్లి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్రస్వామి జాతరను విజయవంతం చేద్దామని కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం ఆలయ ఈవో కిషన్‌రావు అధ్యక్షతన ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ప్రావీణ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. కొత్తకొండలోని వీరభద్రస్వామి ఆలయంలో జనవరి 10 నుంచి జాతర బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలకు జిల్లాలోని పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రోడ్లు, భవనాలు, విద్యుత్, దేవాదాయ, పర్యాటక, రవాణా, ఎక్సైజ్, పశుసంవర్ధక శాఖ తదితర శాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో భక్తితో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కొత్తకొండ దేవాలయం ఎంతో చారిత్రాత్మకమైందని, దేవాలయ ప్రతిష్టతను గ్రామానికి, మండలానికి, జిల్లాకు పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా తెలియజేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలన్నారు. జాతర ఏర్పాట్ల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ అధికారులు బస్సుల సంఖ్య పెంచాలన్నారు. జాతరలో నిరంతరం వైద్య సేవలు, పశువైద్య సేవలు అందించే విధంగా వైద్య, ఆరోగ్య శాఖ, పశువైద్య అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్డు మరమ్మతులను ఆర్అండ్‌బీ శాఖ అధికారులు చేపట్టాలన్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. కాగా, కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ ప్రావీణ్యకు ఆలయ అర్చకులు, ఈవో కిషన్‌రావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం వీరభద్రస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్యను ఆలయ ఈవో కిషన్‌రావు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, కాజీపేట ఏసీపీ తిరుమల్, ఆలయ ఈవో కిషన్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, డీపీవో లక్ష్మీరమాకాంత్, ఆర్టీసీ ఆర్ఎం విజయభాను, ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్, చైల్డ్ వెల్ఫేర్ అధికారి జయంతి, ఆర్అండ్‌బీ ఈఈ సురేష్‌బాబు, డీపీఆర్వో జీవీ భానుప్రసాద్, సీఐ పులి రమేష్, ఎస్ఐ సాయిబాబు, ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ ప్రవీణ్, పశువైద్యాధికారి డాక్టర్ మాలతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ క్రిస్మస్



- సన్నద్ధమైన చర్చిలు, పాస్టర్లు, సంఘాలు
- విద్యుత్ దీపాల వెలుగుల్లో చర్చిలు
- శోభాయమానంగా అలంకరణ

విద్యుత్ వెలుగుల్లో హనుమకొండలోని సెంటినరీ బాపిస్టు చర్చి

క్రిస్మస్ పండుగకు మహానగరం సిద్ధమైంది. క్రైస్తవులకు అతి పెద్ద పండుగ క్రిస్మస్ నిర్వహణకు చర్చిలు, పాస్టర్లు, చర్చిల సంఘాలు సన్నద్ధమయ్యాయి. హ్యాపీ క్రిస్మస్.. అంటూ శుభాకాంక్షల వెల్లడితోపాటు సంబురాలు మిన్నంటుతున్నాయి. యేసుక్రీస్తు జననాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ నిర్వహణకు క్రైస్తవ సంఘాలతో పాటు క్రైస్తవేతరలు కూడా సిద్ధమయ్యారు.

- హనుమకొండ సిటీ

6



ఫాతిమా కేథడ్రల్ చర్చిలో బాలయేసు వద్ద పూజలు చేస్తున్న వరంగల్ బిషప్ ఉడుముల బాల

లోక రక్షణకే క్రీస్తు జననం

- వరంగల్ బిషప్ ఉడుముల బాల
- ఫాతిమా కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు
- బాలయేసు వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): లోక రక్షణ కోసమే ఏసు క్రీస్తు జన్మించాడని, క్రిస్మస్ పండుగ చారిత్రాత్మకమైందని వరంగల్ బిషప్ ఉడుముల బాల ఉద్బోధించారు. క్రిస్మస్ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం అర్ధరాత్రి క్రిస్మస్ జాగరణ దివ్యబలి పూజ జరిగింది. చర్చి ఫాదర్ కాసు మర్రెడ్డి అధ్యక్షతన

మిగతా 6వ పేజీలో...



అంబేద్కర్ సెంటర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- కేంద్ర మంత్రితో ప్రధాని బహిరంగ క్షమాపణ చెప్పించాలి
- రాజ్యాంగంపై గౌరవం లేని కేంద్రం.. రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర
- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

7



కొత్తకొండలో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

కొత్తకొండ జాతరను విజయవంతం చేద్దాం..

- జనవరి 10 నుంచి 18 వరకు ఉత్సవాలు
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

7

సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండండి

బల్దియా అధికారులతో మేయర్ సుధారాణి



అధికారులతో మాట్లాడుతున్న గుండు సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులు సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఈ నెల 30న బల్దియా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళవారం మేయర్ చాంబర్‌లో వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరంలో మంచి నీటి సరఫరా, లీకేజీలు అరికట్టుట, పారిశుధ్య నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్‌వో శంకర్‌లింగం, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, ఈఈలు మహేందర్, శ్రీనివాస్, సంతోష్‌లు పాల్గొన్నారు.

బాక్స్‌డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

గ్రేటర్ వరంగల్ పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో బాక్స్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. మంగళవారం భద్రకాళి బండ్, జంతు ప్రదర్శనశాల ప్రాంతాల్లో కుడా, బల్దియా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. జూపార్క్, అడ్వకేట్స్ కాలనీ నుంచి వచ్చే వరద నీరు సాఫీగా వెళ్లేందుకు బాక్స్ డ్రైన్‌ల ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. భద్రకాళి చెరువు నుంచి నీటి తీసిన తర్వాత అందులో వెలువడిన గుర్రపు డెక్క అవశేషాలను సేకరించేందుకు ఎస్‌హెచ్‌జీ మహిళలను ఎంపిక చేసిన వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీవో అజీత్‌రెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, కుడా, బల్దియా ఈఈలు భీంరావు, సంతోష్, ఏసీపీలు రజిత, ఇర్షాద్, ఏఈ మేనక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్, స్మార్ట్‌సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్ ట్రోఫీ ఈ నెల 27వ తేదీ నుంచి జనవరి 2 వరకు హనుమకొండలోని జేఎన్ఎస్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో క్రీడల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో మంగళవారం క్రీడల నిర్వహణపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి, భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. క్రీడలు జరిగే ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్, రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసుశాఖను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అశోక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల డీలర్లు రైతులకు అండగా ఉండాలి



బేయర్ డీలర్స్ మీట్‌లో పాల్గొన్న నాగుర్ల వెంకటేశ్వర్లు

వరంగల్ వ్యవసాయం, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): రైతులకు డీలర్స్ అండగా ఉండాలని తెలంగాణ రైతు కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం శివనగర్‌లోని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ భవనంలో బేయర్ డీలర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ.. ఎరువుల డీలర్లు రైతుల పక్షపాతిగా వ్యవహరించాలన్నారు. రైతులు ఎక్కువగా డీలర్లనే నమ్ముతారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దని, తగు సహకారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో పలు కంపెనీల ప్రతినిధులు నరేంద్రకుమార్, రంజిత్, అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, సతీష్, శివేష్‌తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు సత్యనారాయణరెడ్డి, రాజేందర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలి

వరంగల్ సిటీ, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): నర్సంపేట మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ పారా మెడికల్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ సత్య శారదకు వినతిప్రతం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఏజెన్సీని రద్దు చేసి వేరే ఏజెన్సీకి కాంట్రాక్టు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దామెర అరుణ్, గాదె పూర్ణచందర్, రొడ్డ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలు దాటడంపై అవగాహన



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు

గిర్మాజిపేట, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటే విషయంలో ఆర్‌పీఎఫ్ పోలీసులు మంగళవారం ప్రయాణికులకు అవగాహన కల్పించారు. వరంగల్-చింతల్ పల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు ట్రాక్ చుట్టుపక్కల ఉన్న జనవాసాలు, రైల్వేగేట్ల వద్ద ఎస్సై జి.వెంకటేశ్వర్లుతో పాటు సీఐ సత్యనారాయణ స్థానికులకు తగు సూచనలు చేశారు. రైలు పట్టాల మీదుగా రాకపోకలు చేయరాదని, రైల్వేగేటు వద్ద నుంచే వెళ్లాలని, రైల్వేగేటు వద్ద కూడా అప్రమత్తంగా ఉండాలని, రైలు వెళ్లిపోయాక గేటు తీసిన తరువాతనే వెళ్లాలని సూచించారు. కొంత మంది రైళ్లపై రాళ్లు విసురుతున్నారని, అలాంటివారికి రైల్వే చట్ట ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా చైర్మన్ బోనాల రాజన్న

మట్టెవాడ, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులు హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల హక్కుల రక్షణ సంస్థ వరంగల్ జిల్లా చైర్మన్ బోనాల రాజన్న సూచించారు. మంగళవారం వరంగల్ పిన్నవారి వీధిలోని శారద హైస్కూల్‌లో వినియోగదారులకు హక్కులు, చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సౌత్ ఇండియా చైర్మన్ గుండా సంతోష్, రాష్ట్ర వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డివిజన్ చైర్మన్ టి.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పాండురంగ విట్టల్, గాదె వాసుదేవ్, శారద పాఠశాల కరస్పాండెంట్ గుముడవెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు ఆన్‌లైన్‌లో సత్వర పరిష్కారం

వినియోగదారుల దినోత్సవంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్‌సిటీ, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల సమస్యలకు ఆన్‌లైన్‌లో సత్వర పరిష్కారం లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. వినియోగదారులు వారి సమస్యలను ఆధారాలతో డిజిటల్ విధానంలో ఫిర్యాదు చేస్తే వర్చువల్ విధానంలో విచారణ జరిపి సత్వర న్యాయం పొందవచ్చన్నారు. డీసీవో కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్, సివిల్ సప్లయీస్ డీఎం.సంధ్యారాణి, డీసీఐసీ జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, క్యాట్కో ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ రతన్‌సింగ్ ఠాకూర్, సిటీ కన్స్యూమర్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దామోదర్, నాగెల్లి సారంగం, బెజ్జంకి ప్రభాకర్, సంపత్, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సత్యశారద మంగళవారం తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, విమానాశ్రయం ఏర్పాటు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, నేషన్ హైవే గ్రీన్ కారిడార్ పనులపై సమీక్షించారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఉపాధి కల్పన, మహిళలతో పాటు పురుషులకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆర్డీవో రేణుకను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, టీజీఐఐసీ జోనల్‌మేనేజర్ స్వామి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

బల్దియా సిబ్బందికి చీరెల పంపిణీ



మధ్యకోటలో నగరపాలక సంస్థ ఉద్యోగులకు చీరెలు, దుస్తులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెల్పుగొండ సువర్ణ-సురేష్

ఖిలావరంగల్,డిసెంబర్ 24 (ఆంధ్రజ్యోతి): బల్దియా సిబ్బందికి 37వ డివిజన్ కార్పొరేటర్ వెల్పుగొండ సువర్ణ-సురేష్ దంపతులు సొంత ఖర్చులతో చీరెలు, దుస్తులను పంపిణీ చేశారు. మంగళవారం ఖిలావరంగల్ మధ్యకోటలోని ఏకశిల పిల్లల పార్కు వద్ద బల్దియా, మలేరియా, వాటర్ సప్లై తదితర 45 మందికి దుస్తులు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిని దూడయ్య, బెడిద వీరన్న, సంగరబోయిన చందర్, అల్లం కేశవరాజు, రాంబాబు, బంగారి శ్రీనివాస్, మధు, రఘు, మైదం లత, రాణి, రాజమల్లు, కిరణ్, రాజు, దేవేందర్, శివాజీలతో పాటు జవాన్ హరినాథ్, రూపారాణి, దశరథ్, శ్యామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 18వ డివిజన్ క్రిస్టియన్‌కాలనీలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ వితంతువులకు చీరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, డాక్టర్ మోహన్‌రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధి పబ్బ చంద్రమోహన్, సలీం తదితరులు పాల్గొన్నారు.



చీరెలను పంపిణీ చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్

అగ్ని ప్రమాదంలో ఒకరికి గాయాలు

కాలిపోయిన గృహోపకరణాలు



అగ్ని ప్రమాదంలో దగ్ధమైన సామగ్రి (ఇన్‌సెట్‌లో గాయపడిన దస్తగిరి)

మిల్స్‌కాలనీ, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 36వ డివిజన్ చింతల్‌లో మంగళవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకరు గాయపడగా ఇంట్లో వస్తు సామగ్రి దగ్ధమైంది. చింతల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన ఓ ఇంట్లో దస్తగిరి అనే యువకుడు అద్దెకు ఉంటున్నాడు. ఉదయం 7.30 గంటల సమయంలో తను బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చేంతలోపే విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. వాటిని ఆర్పే ప్రయత్నంలో దస్తగిరి ముఖానికి, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. ఇంట్లో సామగ్రి అంతా కాలిపోయింది. స్థానికులు మంటలను ఆర్పివేసి దస్తగిరిని ఎంజీఎంకు తరలించారు. మంటలు చెలరేగుతున్న సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సంఘటన స్థలాన్ని తహసీల్దారు బండి నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐ ఆనంద్ పరిశీలించారు. బాధితుడికి ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారు. కాగా, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్లే నిత్యం విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా పెన్షనర్స్ డే

కరీమాబాద్, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ ఖిలావరంగల్ మండల కమిటీ, ఖిలావరంగల్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏకశిలానగర్‌లోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వలభోజు సోమేశ్వర్‌రావు, నరసింహ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెలిశోజు రామమనోహర్ పాల్గొని మాట్లాడుతూ.. పెన్షనర్ల పితామహుడు డి.ఎస్.నకారా చేసిన న్యాయపోరాటం గురించి వివరించారు. ఆయన చూపిన బాటలోనే పెన్షనర్ల సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఈ నెల 27న దేశాయిపేట్ రోడ్‌లో గల కేఆర్ గార్డెన్స్‌లో వరంగల్ జిల్లా పక్షాన 2025 డైరీ అవిష్కరణ, సీనియర్ పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు కర్రు సుధీర్‌బాబు, గౌరవ అధ్యక్షుడు తుమ్మ వీరయ్య, కృష్ణమూర్తి, సదానందం, సీనియర్ పెన్షనర్లు మాదాటి భద్రయ్య, సద్గుణాచారి, శ్రీనివాస రావు, ఎల్లయ్యలను ఘనంగా సత్కరించారు.



సీనియర్ పెన్షనర్లను సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

కాశిబుగ్గ, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ బూత్ ఎన్నికల అధికారి సిద్దోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 20వ డివిజన్ లోని పలు బూత్ కమిటీలను మంగళవారం ఏర్పాటు చేశారు. పలు బూత్‌లకు అధ్యక్షులుగా పుష్ప, కిరణ్‌కుమార్, అశోక్, మహేందర్, మోహన్ రావు, వినీత్, పవన్‌లను నియమించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్, డివిజన్ అధ్యక్షుడు సాజన్, గోపి, అంజలి, లోకేష్, లలిత, భాగ్య చందన, ప్రేమ్‌కుమార్, సాయిచరణ్, తేజ పాల్గొన్నారు.

అవయవదానం అత్యున్నత సేవ

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల అశోక్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పరికిపండ్ల అశోక్

కరీమాబాద్, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవలో అవయవదానం అత్యున్నతమైనదని నేత్ర, శరీర అవయవ దాతల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మంగళవారం కరీమాబాద్ లక్ష్మీనగర్ బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన తరువాత అవయవాలను మట్టిపాలు చేయడం కన్నా దానం చేస్తే చిరంజీవులుగా మిగిలిపోవచ్చని అన్నారు. అనంతరం అవయవదానంపై అశోక్ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, మల్లిపెద్ది కృష్ణశాస్త్రి, రవీందర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను రక్షించాలి

సీపీఎం ఏరియా కార్యదర్శి నలిగంటి రత్నమాల



తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఖిలావరంగల్, డిసెంబర్ 24 (ఆంధ్రజ్యోతి): కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను రక్షించాలని సీపీఎం ఖిలావరంగల్, రంగశాయిపేట ఏరియా కార్యదర్శి నలిగంటి రత్నమాల కోరారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..

ఖిలావరంగల్ మండలం, రంగశాయిపేట ఏరియా బెస్తం చెరువు, లక్ష్మీపురం గ్రాం తంలో సర్వే నెంబర్ 241లో గల ప్రభుత్వ భూమిని కొంద రు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించారని, ఆ భూమి ని గతంలో కలెక్టర్ వాకాటి కరుణ సందర్శించి భూమి చు ట్టూ హద్దులు ఏర్పాటు చేశారని, అయినప్పటికీ కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేశారని, జీవో నెంబర్ 58 ప్రకారం ఆ భూమిని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ధర్మారపు సాంబవ ూర్తి, ఉదయ్, వేణు, రాజు, మల్లయ్య, ప్రకాశ్, మంజుల, స్వాతి, రజియా,సెమినా, రాజేందర్ పాల్గొన్నారు.

సైబర్ వలలో చిక్కి..

- రూ.1,31,000లు పోగొట్టుకున్న యువకుడు
- లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు
- కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులు

వరంగల్ టౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంలో ఓ యువకుడు సైబర్ వలలో చిక్కుకొని భారీగా నగదు పోగొట్టుకున్నాడు. ఆలస్యంగా విషయం గమనించి లబోదిబోమంటూ మంగళవారం నాడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనకు సంబంధించి ఇంతేజార్‌గంజ్ సీఐ మహ్మద్ అబ్దుల్ షూకూర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ ఎల్బీ నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ సాజిద్ కుమారుడు మహ్మద్ సోహెల్ ఇంటర్ పూర్తి చేసి హైదరాబాద్‌లోని టోలీ చౌక్‌లో ఫైర్ అండ్ సేఫ్టీ కోర్సులో నాలుగు నెలలుగా శిక్షణ పొందుతున్నాడు. మరోవైపు కన్‌స్ట్రక్షన్ సైట్స్ విభాగంలో సూపర్‌వైజర్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీన అతడికి టెలిగ్రామ్ యాప్ ద్వారా మెసేజ్ వచ్చింది. మొదట కొంత డబ్బు డిపాజిట్ చేస్తే అదనంగా డబ్బులు వస్తాయని దాని సారాంశం. అది నమ్మిన సోహెల్ అదేరోజు రూ.10 వేలు ఫోన్ పే ద్వారా పంపించగా తిరిగి వారు రూ.8 వేలు పంపించారు. తర్వాత డిసెంబరు 22న రూ.40,000 పంపిస్తే మీకు కమీషన్‌తో పాటు అదనంగా డబ్బులు వస్తాయని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి మరో రూ.40,000 పంపించాడు. కొద్ది సేపటి తర్వాత.. మీరు పంపిన డబ్బులు హోల్డ్‌లో పడ్డాయి.. అదనంగా రూ.81,000 పంపితే మీకు మొత్తం రూ.1,80,000 వస్తాయని నమ్మించారు. దీంతో మళ్లీ రూ.81,000 (మొత్తం రూ.1,31,000)పంపాడు. మళ్లీ కొంత సమయం తర్వాత.. మీ డబ్బులు మళ్లీ హోల్డ్‌లో పడ్డాయి.. మరో రూ.2 లక్షలు పంపించాలని మెసేజ్ చేశారు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు సోహెల్ సైబర్ క్రైం నెంబరు 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. ఇంతేజార్‌గంజ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫిర్యాదులపై స్పందించాలి

మామునూరు ఏసీపీ తిరుపతి

మామునూరు,డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని మామునూరు ఏసీపీ బి.తిరుపతి పోలీసులకు సూచించారు. మంగళవారం ఆయన మామునూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల వివరాలను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకున్నారు. కోర్టులో ఉన్న కేసుల గురించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్‌ఐలు శ్రీకాంత్, కృష్ణవేణి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కడప జిల్లాలో తొలి తెలుగు శాసనం

- పరిశీలించిన చరిత్ర పరిశోధకుడు సతీష్

గిర్మాజిపేట, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా కమలాపురం తాలుకా కలమళ్ల గ్రామంలోని తొలి తెలుగు శాసనం కలమళ్లను తెలుగు చరిత్ర పరిశోధకుడు, వరంగల్ శ్రీ విశ్వేశ్వరయ్య సంస్కృతాంధ్ర డిగ్రీ, పిజీ కళాశాల ప్రిన్సిపాల్ సానబోయిన సతీష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీస్తుశకం 575 సంవత్సరంలో రాయలసీమ (ఇప్పటి కడప జిల్లా కమలాపురం)ను పరిపాలించిన ఎరికల్ ముత్తరాజు ధనుంజయ మహారాజు కలమళ్ల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం కోసం భూమిని దానమిచ్చారని, ఈ విషయాన్ని తెలుగు భాషలో శిలాశాసనం చేయించారని, దీన్ని 1904లో మద్రాసు శాసన పరిశోధన విభాగం గుర్తించగా, 1947-48 లో మద్రాసు విశ్వవిద్యాలయం ప్రఖ్యాత చరిత్రకారులు ఆచార్య నీలకంఠ శాస్త్రి, ఎం.వెంకట్రామయ్య ఎపిగ్రాఫియా ఇండికా సంపుటి 27లో ప్రచురించారని అన్నారు. భారతీయ పురాతత్వశాఖ కలమళ్లను తొలి తెలుగు శాసనంగా అంగీకరించిందని, ప్రస్తుతం రాతి బండలుగా మిగిలిపోయిన కలమళ్లను అక్కడి ప్రభుత్వం పరిరక్షించి భవిష్యత్తు తరాలకు తెలియపర్చాలని సతీష్ కోరారు. ఆయన వెంట రాము, భరత్, రాజు ఉన్నారు.



తొలి తెలుగు శాసనాన్ని పరిశీలిస్తున్న చరిత్రపరిశోధకుడు సతీష్

మార్కెట్లో క్రిస్‌మస్ వేడుకలు

వరంగల్ వ్యవసాయం, డిసెంబరు 24: (ఆంధ్రజ్యోతి): ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం ముందస్తు క్రిస్‌మస్ వేడుకలలో భాగంగా ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల ఆధ్వర్యంలో క్రిస్‌మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, డీఎంవో సురేఖ, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవిందర్‌రెడ్డి హాజ రై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు రైతులకు, కార్మికులకు, వ్యాపారులకు క్రిస్‌మస్ శుభకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ప్రతినిదులు, ఉద్యోగు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పంబారట్టు



గోవిందరాజుల గుట్ట వద్ద కొలనులో పంబారట్టు నిర్వహిస్తున్న అయ్యప్పలు

గిర్మాజిపేట, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంలోని శ్రీగోవిందరాజస్వామి దేవాలయం ప్రాంగణంలో మంగళవారం అయ్యప్పస్వామి పంబారట్టు ఉత్సవం కన్నులపండువగా నిర్వహించారు. పడిపూజ అనంతరం అయ్యప్పను పల్లకిలో ఊరేగించి గోవిందరాజుల గుట్ట వద్ద మున్సిపల్ బతుకమ్మ కొలనులో కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పంబారట్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి సుధాకర్, అయ్యప్ప స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తున్న కీవీ స్కూల్ విద్యార్థులు



రిజ్వానాను అభినందిస్తున్న దాసి సతీష్ మూర్తి

కరీమాబాద్, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): కరీమాబాద్ కీవీ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో రాణిస్తున్నారు. నెట్‌బాల్, ఒలింపియాడ్ పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రతిభచూపారు. ఇటీవల నెల్లికుదురులో నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో విద్యార్థిని రిజ్వానా అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని, బుధవారం నుంచి చత్తీస్‌ఘడ్‌లోని కోర్బాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటోందని ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు. అదేవిధంగా ఇటీవల భారత వాతావరణ శాఖ ఆధ్వర్యంలో 150వ ఫౌండేషన్ డే సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని రాచర్ల లక్ష్మీప్రసన్న రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిందని, అదేవిధంగా వచ్చే జనవరి 14,15 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్ రజిని, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

అమిత్‌షాపై చర్య తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ



కాశిబుగ్గలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కాశిబుగ్గ, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలకు మంత్రి అమిత్ షాను మంత్రి మండలి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం కాశిబుగ్గలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ.. బీజేపీ మొదటి నుంచి మతతత్వాన్ని ప్రేరేపిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ నేతలు శ్రీమాన్, రవి, మస్తాన్, శ్యాం, రాజు, ప్రభాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి వరుణ్, సలీమ్, సునీల్, సదానందం, ఇమ్రాన్, ప్రభాకర్, ఆదాం పాల్గొన్నారు.

హిందువుల త్యాగాలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు వన్నాల వెంకటరమణ

పోచమ్మమైదాన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మం కోసం తాత, తండ్రి స్ఫూర్తితో పోరాడి చిన్నతనంలోనే అమరులైన జోరావర్ సింగ్, ఫాతేసింగ్ త్యాగాలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వీర్‌బల్ దివస్ రాష్ట్ర కోకన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. వరంగల్ 22వ డివిజన్ కొత్తవాడలో మంగళవారం వీర్ బల్ దివస్-2024 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మం కోసం 1704లో జరిగిన సంఘటనలను గత ప్రభుత్వాలు మరిచిపోయినప్పటికీ, ప్రధాని నరేంద్రమోదీ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ వీర్‌బల్ దివస్‌ను అధికారికంగా ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర్ బల్‌దివస్ జిల్లా సర్దార్ గోవింద్‌సింగ్, షణ్ముఖాచారి, బీజేపీ నాయకులు తోట సురేష్, ముద్రాతి వెంకటేశ్వర్లు, కొంతం సంగీత్, సాంబరాజు కమలాకర్, కందకట్ల మల్లికార్జున్, గుంటుక శ్రీధర్, ఆడెపు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL బుధవారం 25 డిసెంబరు 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ



కంప్యూటర్‌ను అందిస్తున్న ప్రతినిధులు

కంప్యూటర్ అందజేత

పర్వతగిరి, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతనెక్కొండ గ్రామశివారు భట్టుతండాకు చెందిన భట్టు నిఖిల్ అనే విద్యార్థికి నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా కంప్యూటర్‌ను అందించారు. తండాకు చెందిన నిఖిల్ ఐఏటీ పరీక్షల కోసం ఆన్‌లైన్ కోచింగ్ తీసుకోవడానికి గాను కంప్యూటర్ అవసరం కావడంతో సంస్థ వ్యవస్థాపకుడు మోహన్‌ను ఆశ్రయించారు. దాత వాంకుడోత్ రమేష్ స్పందించి ఈమేరకు కంప్యూటర్‌తో పాటు నోట్‌బుక్స్, పెన్నులను ఉచితంగా అందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సేవ సైనిక్ రవి పాల్గొన్నారు.



కోడెమొక్కు చెల్లించుకుంటున్న నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి

రాజన్న సన్నిధిలో ఎమ్మెల్యే మాధవరెడ్డి

వేములవాడ కల్చరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగాఆమంగళవారం దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించగా ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరావు రాజన్న ప్రసాదాన్ని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి వెంట ఏఈవో అశోక్ ఉన్నారు.

19వ వార్డులో కరెంట్ స్తంభాల ఏర్పాటు

నర్సంపేట, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్య పరిష్కారం కోసం పట్టణంలోని 19వవార్డులో కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పీసీసీ సభ్యుడు పెండెం రాయానంద్ అన్నారు. కొద్ది రోజుల క్రితం అధికారులతో కలిసి విద్యుత్ స్తంభాల సౌకర్యంలేని వీధులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి సహకారంతో 19వ వార్డులో కరెంట్ స్తంభాలను మంగళవారం ఏర్పాటు చేయించామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాటా రఘు, ప్రచారకార్యదర్శి జన్నుమురళి, కొండి రాజేశ్, కీసరి రాజీవ్, మహదేవుని రాజ్‌వీరు, గుడికందుల సదానందం, కొలువుల నాని, స్వామి, రంజిత్, గణపతి పాల్గొన్నారు.

రైతులను దోచుకుంటున్న దళారులు



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న మాజీ ఎంపీపీ, రైతులు

చెన్నారావుపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పంటలకు మద్దతు ధరలను కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దళారులు రైతులను దోచుకుంటున్నారని మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్ ఆరోపించారు. ఈ మేరకు తహసీల్దార్‌కు మంగళవారం ఆయన వినతి అందించారు. తరుగు పేరుతో క్వింటాల్‌కు ఆరు నుంచి ఏడు కిలోల ధాన్యాన్ని తరుగు తీస్తున్నారన్నారు. రైతుల శ్రమను గుర్తించిన ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తుండగా దళారుల దోపిడీకి రైతులు గురవుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం



విద్యార్థిని సాయినిఖితను అభినందిస్తున్న అధ్యాపకులు

నర్సంపేట టౌన్, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న కె. సాయినిఖిత జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకుంది.ఈ నెల 15న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో జరిగిన జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో కట్ ఆఫ్ విభాగంలో బంగారు పతకాన్ని చేసుకుందని కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో వీరారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.


బిట్స్ కళాశాలలో 'ఎక్స్‌పర్ట్'



కార్యక్రమంలో మాట్లాడుతున్న అఖిహికో (కెన్)సుగియామా

నర్సంపేట టౌన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నర్సంపేట మండలం లక్నేపల్లి శివారులోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎక్స్‌పర్ట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జపాన్ దేశంలోని టోక్యోకు చెందిన డమాస్కస్ కార్పొరేషన్ ప్రతినిధి డాక్టర్ అఖిహికో (కెన్)సుగియామా మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. టెలికమ్యూనికేషన్, సిగ్నల్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఢిల్లీలోని ఎన్ఎక్స్‌పీ సెమీకండక్టర్ చైర్ ప్రీత్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో సెమీ కండక్టర్ రంగం అభివృద్ధి చెందడానికి విద్యా సంస్థల భాగస్వామ్యం కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆరెల్లి రవి

వర్ధన్నపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నల్గొండ జిల్లాలో ఈనెల 30న నిర్వహించబోయే సీపీఐ మహా బహిరంగ సభను విజయవంతం చేయాలని వర్ధన్నపేట సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి పిలుపునిచ్చారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల గౌరవ అధ్యక్షుడు మునిగాల వేణు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు గుడిశాల భిక్షపతి, నూనె ప్రభాకర్, కందిక పుష్ప, సుజాత, సాయిలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి) : పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 45 మంది లబ్ధిదారులకు రూ. 45 లక్షల విలువ గల చెక్కులను అందించారు. అనంతరం 40 శాతం సబ్సిడీతో జాతీయ ఆహర భద్రత మిషన్ కింద 15 కేజీల ఆర్ఎన్ఆర్, 25 కేజీల 1010 సీడ్ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలిసి ఎస్సీ కాలనీలోని డబుల్ బెడ్ రూంలకు రావాల్సిన బిల్లులు వచ్చేలా చూడాలని, ఎస్సారెస్పీ కాలువ ద్వారా చెరువులోకి నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్, ఎంపీవో ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకూలీలను మోసం చేస్తున్న ప్రభుత్వం

గ్యారంటీలు, హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయకూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బీఆర్ఎస్‌నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకంతో సంబంధం లేకుండా ప్రతీ వ్యవసాయకూలీకి ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రతీ ఏటా రూ. 12వేలు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పుడు ఉపాధిహామీ పథకానికి లింకు పెట్టడం సమంజసం కాదన్నారు.

సంవత్సరంలో వందరోజుల పనులు పూర్తి చేసిన కూలీలు ఒకటి, రెండు శాతం మంది మాత్రమే ఉంటారని ఆయన పేర్కొన్నారు. మిగిలిన కూలీలకు మొండిచేయి చూపుతారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయరంగానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసందానం చేసి రైతులు, రైతుకూలీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరుగ్యారంటీలు, 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేవరకు బీఆర్ఎస్ పోరాటాలను కొనసాగిస్తుందన్నారు.



గొర్రెకుంట బాప్టిస్ట్ చర్చిలో మాట్లాడుతున్న రేవూరి

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

గీసుగొండ, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమతాల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. క్రిస్టియన్‌లకు తమ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. క్రిస్టియన్ మహిళలకు సంక్రాంతి తరువాత నాణ్యమైన దుస్తులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాస్టర్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● వర్ధన్నపేట: వర్ధన్నపేటలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ప్రజా సంఘాల నాయకుడు జనగాం చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్, జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నేత జన్ను నర్సయ్య, ప్రజా సంఘాల నాయకులు జక్కి శ్రీకాంత్, అంజయ్య, మామిండ్ల చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎన్ఐసీజీవో చర్చిలో పాస్టర్ ఉమ్మడి ఆంధ్రయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సిలువేరు ఆనంద్, కొండేటి వెంకన్న, కొండేటి కుమారస్వామి, సుమన్, యాకూబ్, మధు, తుమ్మల కుమారస్వామి, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన పునీతరాయప్ప చర్చి

చెన్నారావుపేట: నేటి క్రిస్మస్ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిలు రంగు రంగుల విద్యుత్ కాంతులతో మంగళవారం అలంకరించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరుపుటకు చర్చిల వద్ద నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. తిమ్మారాయన్‌పహాడ్ చర్చిలో ఫాదర్ తుమ్మ యాగారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు.



పీహెచ్‌సీలో టీకాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

చలికాలంలో అప్రమత్తంగా ఉండాలి

పర్వతగిరి, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): చలికాలంలో వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన సందర్శించి రికార్డులు, టీకాలు, మందులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటారని, ఆస్తమా, శ్వాసకోశవ్యాధులు, గుండెపోటు, చర్మసంబంధిత వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.

చలినుంచి రక్షణ చర్యలు చేప డితే వ్యాధులబారి నుంచి కాపాడుకోగలమన్నారు. మాతాశిశు సంరక్షణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌రాజ్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, పీహెచ్ఎన్ నిర్మల, ఫార్మసిస్ట్ రాజేందర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వసంత, ఎన్‌సీడీ స్టాఫ్‌నర్సు కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

వర్ధన్నపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ పినతండ్రి మాజీ సర్పంచ్ ఆంగోతు రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మంగళవారం డీసీ తండాలో బాధిత కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి



సమావేశంలో మాట్లాడుతున్న గాదెగోని రవి

నర్సంపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి విమర్శించారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో మంగళవారం మహ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచరణకు నోచుకోని హామీలనిచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. అరకొర పనులు చేపట్టి ప్రచారాలు జోరుగా చేసుకుంటున్నారన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాఉద్యమాలను కొనసాగించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు గోనె కుమారస్వామి, మంద రవి, నర్రప్రతాప్, కుసుంబబాబురావు, వంగల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, కొత్తకొండ రాజమౌళి, కనకం సంధ్య, మహ్మద్ రాజాసాహెబ్, సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం తదితరులు పాల్గొన్నారు.



పెరియార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

పెరియార్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలి

జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్

వర్ధన్నపేట, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): సామాజిక వేత్త, సంఘ సంస్కర్త పెరియార్ ఈవీ రామస్వామి ఆలోచన విధానాన్ని కొనసాగించాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత, కాంగ్రెస్ జిల్లా నేత జక్కి శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో పెరియార్ ఈవీ రామస్వామి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మిద్దెపాక రవీందర్, జన్ను రాములు, జన్ను నర్సయ్య, మచ్చ రాజు, మరుపట్ల అంజయ్య, మామిండ్ల చెన్నయ్య, మహేష్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకోని విద్యావనరుల కేంద్రం

సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు



మూతపడి ఉన్న విద్యావనరుల కేంద్రం

నెక్కొండ, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న తొమ్మిది విభాగలకు చెందిన ఉద్యోగులు ఇరవై రోజులుగా సమ్మెలో పాల్గొటుండటంతో నెక్కొండలోని విద్యావనరుల కేంద్రం మూతపడింది. విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయిలో విధులను నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె కారణంగా విద్యా వ్యవస్థలోని పలు కార్యక్రమాలు కుంటుపడ్డాయి. కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు కూడా సమ్మెల్లో పాల్గొటుండటంతో గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు విద్యాబోధనకు దూరమై ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలల్లో తాత్కలికంగా ఒక్కరిద్దరు ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ వేయగా మొక్కుబడిగా విద్యాబోధన జరుగుతోంది.

మండలంలోని పెద్దకొర్పోలులో ఉన్న కస్తూర్బా గురుకులంలో ఆరు నుంచి పదో తరగతి వరకూ 149 మంది విద్యార్థులకు విద్యాబోధనలు కేవలం ముగ్గురు ఉపాధ్యాయులే చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సమ్మెల్లో కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారులు, ఉద్యోగులు, విద్యావనరుల కేంద్రం ఉద్యోగులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్, కాంప్లెక్స్ లెవెల్ సీఆర్పీలు, పాఠశాల స్థాయి పీటీఐలు సమ్మెల్లో పాల్గొంటున్నారు.

వాట్సాప్ గ్రూపులో వివాదాస్పద మెసేజ్

అడ్మిన్‌తో పాటు మరొకరికి 14 రోజుల రిమాండ్

దుగ్గొండి, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): గొడవలకు కారణమయ్యే విధంగా వాట్సాప్ గ్రూపులో మెసేజ్ పెట్టిన వ్యక్తితో పాటు గ్రూపు అడ్మిన్‌పై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. దుగ్గొండి పోలీసు స్టేషన్‌లో సీఐ సాయిరమణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బిక్కాజిపల్లి గ్రామ వాట్సాప్ గ్రూపును 55 మందితో ఏర్పాటు చేశారు. గ్రూపులో గ్రామానికి చెందిన మాచపత్రి ఈశ్వరయ్య ఈనెల 7, 8 తేదీలలో పార్టీలను రెచ్చగొట్టే విధంగా, గ్రూపు సభ్యులను అవమాన పరిచే విధంగా వాయిస్ మెసేజ్ చేసినట్లు సీఐ వెల్లడించారు. మెసేజ్‌లపై గ్రామస్థుడు ఫిర్యాదు చేయగా గ్రూపులో మెసేజ్ పెట్టిన ఈశ్వరయ్య, గ్రూపు అడ్మిన్ మెరుగు రాజులపై కేసు నమోదు చేసి రెండు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరచగా న్యాయ మూర్తి వారికి 14 రోజుల వరకు రిమాండ్ విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

పాన్‌షాపులో చోరీ

వర్ధన్నపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వర్ధన్నపేటలోని ఓ పాన్ షాప్‌లో చోరీ జరిగింది. పాన్‌షాప్ నిర్వాహకుడు కుక్కల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని హేమ బార్ వద్దగల పాన్‌షాప్‌లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రూ. 10 వేల విలువ గల సిగరేట్లు ఎత్తుకెళ్లగా మంగళవారం పోలీసులకు రమేష్ ఫిర్యాదు చేశారు.

జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

గీసుగొండ, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధిలో శ్రీనరసింహదత్త జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం జరిగి పత్తి కాలిపోయింది. పత్తిని జిన్నింగ్ చేసే క్రమంలో ఈ ప్రమాదం సంభవించగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఫైర్‌ఇంజిన్ వచ్చి మంటల ఆర్పింది. ఈ ఘటనలో ఏ మేరకు జిన్నింగ్ పత్తి, ముడిపత్తి కాలిందనే వివరాలు తెలియాల్సి ఉంది. గతంలో కూడా పలు సార్లు ఇదే జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు.

అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

చెన్నారావుపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): చెన్నారావుపేటకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి చిరుతం సంపత్ (45) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపారు. సంపత్ దామెర మండలంలోని మహాత్మజ్యోతిరావుపూలే గురుకులంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయనను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా ఆరోగ్యం విషమించి మృతి చెందాడు. సంపత్‌కు భార్య మాధవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. వివిధ పార్టీల నాయకులు సంపత్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సమస్యలకు ఆన్‌లైన్‌లో సత్వర పరిష్కారం

వినియోగదారుల దినోత్సవంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్‌సిటీ, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల సమస్యలకు ఆన్‌లైన్‌లో సత్వర పరిష్కారం లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరే ట్‌లో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. వినియోగదారులు వారి సమస్యలను ఆధారాలతో డిజిటల్ విధానంలో ఫిర్యాదు చేస్తే వర్చువల్ విధానంలో విచారణ జరిపి సత్వర న్యాయం పొందవచ్చన్నారు.

డీసీవో కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్, సివిల్ సప్లయీస్ డీఎం.సంధ్యారాణి, డీసీఐసీ జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, కన్సూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, క్యాట్కో ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ రతన్‌సింగ్ ఠాకూర్, సిటీ కన్సూమర్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దామోదర్, నాగెల్లి సారంగం, బెజ్జెంకి ప్రభాకర్, సంపత్, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సత్యశారద మంగళవారం తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, విమానాశ్రయం ఏర్పాటు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, నేషన్ హైవే గ్రీన్ కారిడార్ పనులపై సమీక్షించారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఉపాధి కల్పన, మహిలలతో పాటు పురుషులకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆర్డీవో రేణుకను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, టీజీఐఐసీ జోనల్‌మేనేజర్ స్వామి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఒకరికి గాయాలు

మిల్స్‌కాలనీ, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 36వ డివిజన్ చింతల్‌లో మంగళవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకరు గాయపడగా ఇంట్లో వస్తు సామగ్రి దగ్ధమైంది. చింతల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన ఓ ఇంట్లో దస్తగిరి అనే యువకుడు అద్దెకు ఉంటున్నాడు. ఉదయం 7.30 గంటల సమయంలో తను బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చేంతలోపే విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. వాటిని ఆర్పే ప్రయత్నంలో దస్తగిరి ముఖానికి, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. ఇంట్లో సామగ్రి అంతా కాలిపోయింది. స్థానికులు మంటలను ఆర్పివేసి దస్తగిరిని ఎంజీఎంకు తరలించారు.

మంటలు చెలరేగుతున్న సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సంఘటన స్థలాన్ని తహసీల్దారు బండి నాగేశ్వర్‌రావు, ఆర్ఐ ఆనంద్ పరిశీలించారు. బాధితుడికి ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారు. కాగా, విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గుల వల్లే నిత్యం విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.